# ఉంటారంటారా?

[చిన్న కథ]

ఈ కథలోని డాక్టరుపాత్ర చిత్రతరంగావుంది. ధనవంతులవద్ద పెద్దఫీజులుగుంజి పేదవాళ్ళకు ఉచిత, ఉపకారపూర్వక వైద్యంచేయడం అతని తీరు. సాధారణ వైద్యులు డబ్బుఇచ్చేవారికి బాగా వైద్యంచేసి పేదల్ని ఈసడిస్తారు. ఈ కథలోని డాక్టరు అట్టివాడు కాడు. అతడు అసాధారణుడు. ఐనా అతడు జమీందారుని రొక్కించి డబ్బు అడగడం పేదరాలు చూచింది. తన బిడ్డ చికిత్సవిషయంలోకూడా డాక్టరు అట్లా నిక్కచ్చి చేస్తాడేమో అని ఆమె అనుమానం. కాగా తనకున్న ఆస్తిలో విలవైన చేతిగాజులు తీసి ఆమె అతనికి ఈయబోయింది. కాని అతడు తీసుకుంటాడా? జమీందారుఇంటికి జమీందారుకారులో వెళ్ళాడు డాక్టరు. పేదరాలి ఇంటికి ఆమెను తీసుకుని తన కారులో వెళ్ళాడు. జమీందారు బిడ్డకేసువిషయంలో రెండునిమిషాలుమాత్రమే వెచ్చించిన డాక్టరు పేదరాలి బిడ్డకోసం గంటలకొద్దీ శ్రమించాడు. డాక్టర్లవద్ద ఇట్టి ఉదారత అపరూపం కదా! ఇట్లు ఈకథలోని ప్రధానపాత్ర ఉపాదేయమైనదై వుంది. —సంపాదకుడు.

రచయిత:

## గుంటూరు సత్యనారాయణ, యం.యే.

'బాబూ! బాబూ!'

'.........'

'డాక్టరు బాబూ!'

'ఎవర్రా అది?'

'బాబు, వెంకట్రావు పంతులుగారి నౌఖరునండి!'

'ఏం, అర్ధరాత్రివే ళొచ్చేవు.'

'అమ్మాయిగారికి జెరం ఎచ్చిపోయింది, తవర్ని నుంచున్నపాటున తీసుకురమ్మన్నారండి.'

'మందుకి చీటీ ఇస్తాను పట్టుకుపో. మరేం ఫరవాలేదు, పొద్దుటే వస్తానన్నానని చెప్పు.'

ఇంతలో, ఆర్చి మళుపు తిరిగి రోల్స్‌రాయ్స్ కారొకటి నిశ్శబ్దంగా లోపలికి పాకిరింది. నలభైయేళ్ళమనిషి, తొందరగా కారుదిగి, గుమ్మందగ్గిరకొచ్చి:

'డాక్టర్! ఏమిటింకా ఆలస్యం చేస్తున్నారు. కొంప మునిగి పోతుంది. చిట్టికి జ్వరం హెచ్చిపోయింది. చప్పున రావాలి.'

'వెంకట్రావుగారూ! మీలాంటివాళ్ళే ఇలా ఖంగారుపడితే ఎలాగ? జ్వరం ఎంతఉంది?

'నూట ఒకటి?'

'దీనికేనా ఇంత ఖంగారు? అమ్మాయికేం పరవాలేదు...వొట్టి అజీర్తిమీద కాస్తూన్న జ్వరంగాని...'

'రాక తప్పదు. నాకు మాచెడ్డ ఖంగారుగావుంది. విజిటింగ్ ఫీజు కోసమని మీరు జంకవద్దు...ఎంతయినా సరే యిస్తా. మీరు వచ్చి చూస్తే చాలు మాకు భరోసాగా ఉంటుంది.'

'ఎంత తెచ్చేరు ఫీజు?' అన్నాడు, నిశ్చలంగా, డాక్టరు మోహనరావు.

వెంకట్రావు తుళ్ళిపడ్డాడు. తనొక జమీన్‌దారుగదా. ఇంత నిక్కచ్చి చెయ్యగలడా, ఎంత పేరుపడ్డ డాక్టరైనా అనుకున్నాడు. తీరా మాట వచ్చేసింది. హోదాకి తక్కువ ఉండకూడదు...

'వంద!...' అన్నాడు నెమరు వేస్తూ.

'బా...బూ!' ఆర్తారవం... దూరంగా... గేటుదగ్గర ... చీకట్లో...

'ఎవరది?'అన్నాడు మోహన్.

'డా...క్ట ..రు... బాబూ! ...రక్షించండి...నా . యనా! ...పిల్ల...చచ్చిపోతోంది ..బాబూ...!'

ఆవ్యక్తి లోపలికొచ్చింది. ఆర్చిలోని విద్యుద్దీపం పద్దెనిమిదేళ్ళ శల్యంమీద మెరుస్తోంది. ఆమెకు ఒంటినిండా బట్టయినా లేదు. కళ్ళనీళ్లు జలజల రాలుతున్నాయి. చేతులు రెండూ జోడించి నించుంది, దైన్యం స్వరూపంపొందినట్టు ..

'ఎవరునువ్వు? ఏంకావాలి?' అన్నాడు మోహన్.

'బాబూ! ...అ ...నా.. థ ...పక్షిని...నాపిల్ల ...చచ్చి .. పోతోం...ది...రక్షిం...చండి!' అని కూలబడింది.

'ఇప్పుడేమిటీ వెధవగోల! .. డాక్టర్! చప్పునరారూ?' అన్నాడు వెంకట్రావు.

మోహన్ అలాగ ఆమెవేపే చూస్తూ అన్నాడు. 'వెంకట్రావుగారూ! అయిదువందలు తక్కువైతే కాలు కదపను'

'ఆఁ?'

'అయిదువందలు. అదైనా రెండునిముషాలు, అంతే! చప్పున చెప్పండి! ఈమె ఇంటికి వెళ్లాలి వేగం!..'

వెంకట్రావు కోపం దిగమింగుకొని 'సరే, రండి!' అన్నాడు.

---

## నీరుల్లి మగణ్ణి యేర్చికూర్చేది

నీరుల్లి అంటే సాధారణంగా అందరికీ నీరసభావం.

పెద్దలు దానిని సాత్వికాహార పదార్థం కాదంటారు.

నీరుల్లి వాసనను సాధారణంగా అందరూ ఈసడిస్తారు.

కాని, వాటిని ఎందరు ఎన్నివిధాల ఆక్షేపించినా, వాటిని తరుగుతూ ఎందరు ఎన్ని కన్నీళ్లు కార్చినా ప్రపంచంలో వాని ప్రాముఖ్యం తగ్గిపోలేదు.

ఒకప్పుడు నీరుల్లిపాయలు వధువులకు వారికి తగిన వరుల్ని ఎంచుకునే సాధనాలుగా వుండేవి.

నలుగురు లేక ఐదుగురుగా వుండే పెళ్ళికొడుకుల్లో తమకు తగినవాడు ఎవడో తెలిసికోడానికి పూర్వకాలంలో కొన్నిదేశాల్లో కన్యలు నీరుల్లిపాయల్ని ఆశ్రయించే వారు.

ఆకన్యలు నాలుగైదు నీరుల్లిపాయలు తీసుకుని వానిమీద వరులపేళ్ళల్లో మొదటి అక్షరాలు వ్రాసి ఒకమూల చీకట్లో పడేసేవారు.

రెండుమూడు రోజులు పోయాక వానిని తీసి చూసి అందులో ఏపాయముందుగా మొలకలెత్తితే ఆ పాయమీద పేరుగల వరుణ్ణికి భర్తగా ఆకన్యలు స్వీకరించేవారు.

---

మోహన్ నౌఖర్ను పిలిచి, "నేను రెండునిముషాల్లో తిరిగివస్తాను, కారు సిద్ధంగా ఉంచమను డ్రైవర్ని లేపి," అన్నాడు వెంకట్రావుగారి కారెక్కుతూ.

'అమ్మా! ఇప్పుడే వస్తా, కూచో!' అన్నాడామెతో కారు ముఖం తిరుగుతూంటే.

* * *

మోహన్‌రావు పేరుపొందిన డాక్టరు. అంత అమృతహస్తం లేదని ప్రతీతి. అంచేత గొప్పవాళ్ళంతా, జలుబుచేసినా, కొంచెం జ్వరం తగిలినా, కాలు బెణికినా. అతడికి వందలిచ్చి పిలిపించుకొనేవారు. కనీసం రెండువందలు తక్కువ లేదు విజిట్‌కి. అతణ్ణి పిలిపించడం గొప్పవాళ్ళకు ఒక ఫాషన్!

* * *

మీరీపై రెండు ముక్కలూ, చదివేలోపున, మోహన్ తిరిగి వచ్చేడు.

'అమ్మా! అలా, ఆకారులోకి పద ..' అన్నాడు మామూలుగా, ఆసుపత్రిలో చీటీలు రాస్తూ ప్రశ్నలు వేసే గొంతుకతో...

'బాబూ! ...నేనే? ...కారులో!...నాకు గుండె...'

'నోరుమూసుకుని చెప్పినట్టు చెయ్యి! అవతల పిల్ల ఏస్థితిలో ఉందో? ..ఊఁ...ఎక్కు వేగం?...'

'పేద...రా...ల్ని...'

'ఒరేయ్ అప్పడూ...పట్టుకుని కారులో వెయ్ దీన్ని! లేకుంటే

వెర్రిముండ కూతుర్ని చంపేసుకుంటుంది ఈ ఆలస్యంలో!'......

అరగంటలో తిరిగి వచ్చేడు మోహన్. కారులో తల్లీ, పిల్లా కూడా వచ్చేరు. వెంటనే హాస్పిటలుకు తిప్పేడు కారు, మందుల పెట్టె తీసుకుని. దారిలో: 'అమ్మా పిల్లకి శస్త్రచికిత్స చెయ్యాలి. ప్రమాదం ఉండకూడదు. ఆపైన భగవంతుడి దయ!'

ఆమె మాటాడకుండా, కళ్ళ నీళ్లు కారుస్తోంది.

'నువ్వు ధైర్యం చిక్కబడితే, నాకు సగం బల?' అన్నాడు డాక్టర్.

# ఉప్పు ఏల తింటాము?

మనం ఉప్పు తినకపోతే మనం తినే పంచదార నిరుపయోగమౌతుంది. నిరుపయోగం కావడమే కాదు ప్రమాదిస్తుంది కూడాను.

ఉప్పు తినకపోతే మనకు జబ్బు చేస్తుంది. మన రక్తంలోని పంచదార పాలు ఎక్కువ అవుతుంది అందుతో మధుమేహం ఏర్పడుతుంది.

పంచదార రక్తంలో ఎక్కువ ఏర్పడకుండా అది శరీరకార్యానికి ఉపయోగపడేటట్లుగా ఉప్పు మనకు మేలు చేస్తుంది.

ఉప్పులో వున్న క్లోరిన్ అనే పదార్థం ఈపనిని చేస్తుంది. మధుమేహ చికిత్సలో పాశ్చాత్యవైద్యులు వాడే 'ఇన్సులిన్' అనే మందులో కూడా క్లోరిన్ వున్నది.

కారు ఆసుపత్రిదగ్గర నిలిచింది ...పిల్లని శస్త్రచికిత్సాలయానికి తీసుకెళ్ళేరు. తల్లిని ఒక గదిలో కూర్చోపెట్టేరు. దాదు లిటూ, అటూ తిరుగుతున్నారు అడావిడిగా.

పావుగంట...

అరగంట .

ఎలావుందో? ... బతుకుతుందా?...ఈడాక్టరుగారు డబ్బడిగితే! .. చూసిరావడానికే ఐదువందలు పుచ్చుకున్నాడు!...తనదగ్గర లేదంటే ..పీక తీసేస్తాడా? .. టంగు, టంగున, మూడుగంటలు కొట్టింది గోడమీద గడియారం .. ఆమె త్రుళ్ళిపడ్డది ..

మోహన్ కొత్త తువాలు మడతతో చేతులు తుడుచుకుంటూ పైకి వచ్చేడు. కళ్లు చింతనిప్పుల్లా ఉన్నాయి నిద్రలేక. నోట్లో సిగరెట్టు కాలుతోంది అలసిపోయిన చిరునవ్వుతో, 'ఇక ఫరవా లేదు' అన్నాడు

ఆమె 'ఆఁ?' అని వెనక్కు జేరబడ్డది ..

* * *

'బాబూ' . నిరుపేదరాల్ని .. ఇంతకన్న ఇవ్వలేను'' అని తన చేతి గాజులజత తియ్యబోతోంది ఆమె, తనబిడ్డ ఇంటికివచ్చిననాడు.

అతడు నవ్వుతూ 'అదేవిటి? నేనే ఇంకా నీకు మూడువందలు బాకీ ఉన్నాను. ఆవేళరాత్రి వెంకట్రావు గారివద్ద అయిదువందలూ పుచ్చుకున్నది నీకూతురుకోసమే. ఆయన పిల్లకేం, తెగులు! పోతులాగున్నది. అమన్నాటికే జ్వరం వదిలి పోయింది! ఇదిగో సొమ్ము! అమ్మాయికి పెళ్ళిచేసుకో...ఊఁ! ...ఇక వెళ్లు.. అట్టే వాగకుమీ నాకు తలనొప్పి!' అని తలుపేసుకున్నాడు, నవ్వుతూ

# పెళ్లి వెటుకులు

### కొరియాలో

పెళ్ళైన తరవాత రెండురోజుల వరకు పెళ్ళికూతురు ఆతన మగణ్ణి చూడకూడదు. పెనిమిటిని చూడ్డకుండా వుండేటంగుకు ఆరెండు రోజులు జిగురు పెట్టి పెళ్ళాం కనురెప్పలు అంటిస్తారు.

### దక్షిణ ఆఫ్రికాలో

స్వాజి జాతి పడుచు పెళ్ళి నిశ్చయమయ్యేవరకు తలకట్టు పొడుగ్గా పెంచుకోకూడదు.

### పనామాలో

పెళ్ళిచేసుకునేటప్పుడు పడుచులు తలకట్టు అంట కత్తిరి వేయించుకోవాలి.

### మొరాకోలో

మూర్ జాతి పెళ్ళికొడుకుని అతనికి అంటివుండే పీడలు తొలగిపోవడానికిగాను అతని బ్రహ్మచారి మిత్రులు పట్టుకొని కొడతారు.

బెర్బరుజాతి పెళ్ళికొడుకులు పెళ్ళైన తరవాత అత్త, వదిన, మరదలు, మామ, బావ, మరది మున్నగువారితో కొన్ని నెలలపాటు మాట్లాడకూడదు.

### యుగోస్లావియాలో

పెళ్ళిరోజంతా పెళ్ళికూతురు తెర చాటున వుండాలి. ఆతెర బాగా పెద్దదిగా గుడారంమాదిరిగావుంటుంది.